ఏజెన్సీలకు తీపి కబురు..!

మధ్యాహ్న భోజన వర్కర్లకు పెరిగిన గౌరవ వేతనం

- నెలకు రూ.3 వేలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- అమలుపై స్పష్టత లేని వైనం
- వేతనం కోసం వర్కర్ల ఎదురుచూపులు
- అయోమయంలో అధికారులు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

నేలకొండపల్లి: పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా గతంలో వేతనాలు లేక, బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారు. ఇటువంటి తరుణంలో మధ్యాహ్నం భోజన వర్కర్లకు నెలకు రూ.3 వేలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాల కింద ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతోంది. ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా బియ్యాన్ని ఎంపిక చేసిన ఏజెన్సీలకు ఇస్తుండగా, వంట చెరుకుతో పాటు కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులు అన్నీ ఏజెన్సీలే సమకూర్చుకొని పిల్లలకు వండి వడ్డిస్తున్నారు. ఇందుకోసం ప్రాథమికస్థాయిలో ప్రతీ విద్యార్థికి రోజుకు రూ.5.45, ఆరు నుంచి ఎనిమిది విద్యార్థులకు రూ.8.17, తొమ్మిది నుంచి పది తరగతులకు రూ.10.17 చొప్పున చెల్లిస్తున్నారు. బిల్లులతో పాటు వీరికి గౌరవ వేతనం కింద నెలకు రూ.1,000 చెల్లిస్తున్నారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు ఉన్నాయి.

ఆందోళనలకు స్పందన..

గత కొంత కాలంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు, వేతనాలు పెంచాలని ఏజెన్సీ సభ్యులు ఆందోళన బాట పట్టారు. దీనికి స్పందించిన తెలంగాణ సీఎం కేసీఆర్ నెలకు రూ.3,000 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రాలేదు. దీంతో భోజన కార్మికులు పలుసార్లు ప్రభుత్వానికి విన్నవించటంతో మూడు రోజుల కిందట వేతనం పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో కార్మికులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

స్పష్టతపై అయోమయం..

నేలకొండపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలు–36, ప్రాథమికోన్నత పాఠశాలలు–11, ఉన్నత పాఠశాలలు–13 ఉండగా.. అన్ని పాఠశాలల్లో కలిపి దాదాపు 4,011 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. వీరికి 102 ఏజెన్సీలు పని చేస్తున్నాయి. వర్కర్లకు వేతనాలు పెరగటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఉత్తర్వుల్లో స్పష్టత లేకపోవటంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ఎప్పటి నుంచి ఇవ్వాలి అనే విషయాన్ని స్పష్టంగా ప్రకటించలేదు. దీంతో కొంత సందిగ్ధత నెలకొంది.

వెంటనే అమలు చేయాలి..



ఏళ్లుగా సర్కార్ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వండి వడ్డిస్తున్నందుకు నెలకు రూ. 1,000 వేతనం ఇచ్చారు. ప్రభుత్వం పెంచిన వేతనాన్ని వెంటనే అమలు చేసి, బకాయిలు విడుదల చేయాలి.

– కె.ధీనాకుమారి, మధ్యాహ్న భోజన వర్కర్, అనంతనగర్

పెండింగ్ బిల్లులు చెల్లించాలి..



మధ్యాహ్న భోజన కార్మికుల గోడును ఇప్పటికై నా అర్థం చేసుకుంది. పెంచిన వేతనాలు ప్రతి నెలా 1వ తేదీన అందించే ఏర్పాట్లు చేయాలి. అదే విధంగా వారికి అందాల్సిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలి.

– పి.నాగేశ్వరరావు, సీటు నాయకులు, నేలకొండపల్లి

అమలుపై స్పష్టత లేదు..



మధ్యాహ్న భోజనం వర్కర్లకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఏ నెల నుంచి ఇవ్వాలో స్పష్టత ఇవ్వలేదు. తదుపరి ఉత్తర్వులు కోసం ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వం ఆదేశాల మేరకు చెల్లిస్తాం.

– బి.రాములు, ఎంఈఓ, నేలకొండపల్లి

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ వీపీ గౌతమ్



సమీకృత మార్కెట్ పనుల వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మంమయూరిసెంటర్: నగరపాలక సంస్థ పరిధిలోని గట్టయ్యసెంటర్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, ప్రకాష్‌నగర్, రంగనాయకులగుట్ట, గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, గుత్తేదారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పనులను నిరంతరాయంగా చేపట్టి వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రారంభానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, అర్బన్ తహసీల్దర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకమండలి సభ్యులు

కూసుమంచి: కూసుమంచిలోని రామలింగేశ్వరస్వామి ఆలయం (శివాలయం) నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మంగళవారం ఆలయంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా కొక్కిరేణి వీరస్వామి, సభ్యులుగా మక్కపల్లి రామకృష్ణ, నలగాటి నాగేశ్వరరావు, నెల్లూరి సత్యనారాయణ, అర్వపల్లి వెంకటేశ్వర్లు, కట్ల ముత్తయ్య, నాగిరెడ్డి సునీత, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా శేషగిరి శర్మ నియమితులయ్యారు. కాగా, ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సమక్షంలో వారిచే ఆలయ ఈఓ శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన పాలకమండలి ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించటంతో పాటు త్వరలో జరిగే మహా శివరాత్రి వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతేకాక ఆలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈనేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభ ఫ్లెక్సీలో కొందరు సర్పంచ్ మోహన్ ఫొటోలేదని, మరికొందరు పాలకమండలిలో ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని వాదనకు దిగటంతో కార్యక్రమానికి ఆటంకం నెలకొంది. దీంతో పోలీసులు, నాయకుల జోక్యంతో వాదన సర్దుమణిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, మాజీ పోలీస్ అధికారి సాధు వీరప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ చెన్నా మోహన్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన 14 లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపీపీ వజ్జా రమ్య, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీఓ కె.జమలారెడ్డితో పాటు గండు సతీష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాలాభిషేకం

సీఎం, మంత్రి చిత్రపటానికి..



ప్రెస్‌క్లబ్‌లో పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం జర్నలిస్టుకు ఇళ్ల స్థలాల పంపిణీకి శ్రీకారం చుట్టడం హర్షణీయమని ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు అన్నారు. ఈమేరకు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం కేసీఆర్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి అజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు కొన్నాళ్లుగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టీ.ఎస్.చక్రవర్తి, కోరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి..

కూసుమంచి: నూతన బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి రూ.17,700 కోట్లను కేటాయించినందుకు మంగళవారం జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సర్పంచ్ రాయభారను స్వాతి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, ఉప సర్పంచ్ తంగెళ్ల ఉమ, సొసైటీ వైస్ చైర్‌పర్సన్ దారా జయశ్రీ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన వైఎస్సార్‌టీపీ నాయకులు ఊడుగు సుధాకర్ టై, బెల్టులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను హెచ్‌ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ కాంపాటి ఉపేందర్, గ్రామ పెద్దలు బొల్లికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌తో కలెక్టరేట్ ఉద్యోగి మృతి

తిరుమలాయపాలెం: ఖమ్మం కలెక్టరేట్‌లో సీడీఎంఏగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన దైద రాధ(40) కేన్సర్‌తో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. ఈమె గత ఐదేళ్లుగా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తుండగా రెండేళ్ల క్రితం కేన్సర్ బారిన పడి వైద్య సేవలు పొందుతోంది. మెరుగైన చికిత్స కోసం కుటుంబసభ్యులు వైజాగ్ తీసుకెళ్లగా మంగళవారం ఆమె ఆరోగ్యం క్షీణించి మృతిచెందింది. ఆమెకు భర్త మత్తయ్, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాష్ట్ర ఇన్‌చార్జ్‌ను కలిసిన నాయకులు



మాణిక్‌రావ్‌ను సన్మానిస్తున్న ముస్తఫా

ఖమ్మం సహకారనగర్/కూసుమంచి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రేను ఖమ్మం, పాలేరుకు చెందిన నాయకులు హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ముస్తఫా,రామ సహాయం మాధవీరెడ్డి తదితరులు ఆయనను సన్మానించి పలు అంశాలపై చర్చించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	40	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	46	తోటకూర	2
దొండ	28		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	76		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		20
చామగడ్డ	64	పుదీన	1
క్యారెట్	28		20
క్యాప్సికం	46	-ఖమ్మం వ్యవసాయం	

ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్: ఆల్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం ఖమ్మంలోని వీడీవోస్ కాలనీలో గల తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తున్న 1% చందాతో కూడిన నగదు రహిత ఆరోగ్య పథకాన్ని కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అల్‌మేవా జిల్లా అధ్యక్షుడు షేఖ్ యాకుబ్‌పాషా, జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ మదర్‌సాహెబ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జమీరుద్దీన్‌తో పాటు షేక్ నయీమ్, ఖాదర్ బాబా, సయ్యద్ సాధిక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్లు..

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్‌ను గిరిజన విద్యుత్ ఉద్యోగులు సోమవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఆపరేషన్స్ ఎస్ఈ ఎ.సురేందర్, గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అజ్మీరా రాందాస్, కార్యదర్శి భాను ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా బాలాజీ, విజయ్‌కుమార్, డీఈలు వెంకటేశ్వర్లు, హీరాలాల్, భద్రుపవార్, 327 యూనియన్ జిల్లా అధ్యక్షుడు మందపాటి సత్యనారాయణరెడ్డి, సీఐటీయూ కంపెనీ ప్రెసిడెంట్ ముత్తమాల ప్రసాద్, టీఆర్‌వీకేఎస్ జిల్లా కార్యదర్శి యు.శ్రీనివాస్, 1104 కంపెనీ కార్యదర్శి తక్కెళ్లపల్లి శేషగిరిరావు, ఏడీఈలు భీమ్‌సింగ్, రామకృష్ణ, కోక్యా నాయక్, వెంకన్న, చంద్రకళ, మంగ్యాజీ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై భగ్గుమన్న కార్మిక సంఘాలు



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు



ఖమ్మం డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు


ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్‌లకు అనుకూలంగా ఉందని, అన్ని రంగాల వారిని విస్మరించారని తెలుపుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు మంగళవారం స్థానిక మయూరిసెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వ్యవసాయ, విద్యా రంగాలకు 30శాతం చొప్పున నిధులు కేటాయించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని, రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి, నగర కార్యదర్శి మోహన్‌రావు, సహాయ కార్యదర్శి ఎస్‌కె. సుభాన్, శ్రీను, మల్లేష్, రామకృష్ణ, ఉప్పలయ్య, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రెండు శాతం నిధులు కేటాయించాలి..

ఖమ్మం మామిళ్లగూడెం: బడ్జెట్‌లో ఆర్టీసీకి రెండు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం డిపో ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో కన్వీనర్ గుండు మాధవరావు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, బస్సుల పెంపుదలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గుర్రం రామారావు, లింగమూర్తి, రవికుమార్, మధు, పి.వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పద్మ, శైలజ, అన్వర్, రవి పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి..

తిరుమలాయపాలెం: వ్యవసాయ కూలీలు, కార్మికులు, కర్షకుల హక్కుల సాధనకై ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.2లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా.. కేవలం రూ.60వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. అంతేకాక కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నెర్సుల వెంకటేష్, నర్సయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, కొమ్ము వెంకన్న, రాములు, సుధాకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎర్ర శ్రీనివాసరావు

విజయవంతం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: మే 1 నుంచి 18 రోజుల పాటు వివిధ దేశాల ప్రతినిధులతో జరిగే వర్చువల్ శిఖరాగ్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు కోరారు. తెలంగాణ కళాపరిషత్, ఇంటర్ నేషనల్ రాయల్ కౌన్సిల్ ద్వారా చేస్తున్న ప్రపంచ శాంతి క్యాంపెయిన్ 2023కు ప్రపంచ ప్రజలందరూ వసుదైక కుటుంబంలా శాంతియుతంగా కలిసి మెలిసి ఉండాలని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. వివిధ దేశాల నాయకులు, ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తమ సందేశాలను పంపించాయని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ కూడా తమ సందేశాలను పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

రేపు మండల దిగ్బంధనం..

నేలకొండపల్లి: ఈ నెల 9న చేపట్టనున్న మండల దిగ్బంధనాన్ని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన పార్టీ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమలాపురం గ్రామ గిరిజన రైతుల భూములకు సంబంధించిన రహదారిని ఆక్రమించుకుని అన్యాయం చేశారని ఆరోపించారు. గిరిజనులకు దారి ఇప్పించే వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే రేపు(గురువారం) జరిగే నేలకొండపల్లి మండల దిగ్బంధనానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తీయ శ్రీనివాసరావు, మండల నాయకులు మాధవరావు, మల్లెబోయిన ఉపేందర్, కౌన్సిల్ సభ్యులు కాశిబోయిన అయోధ్య, సలాం, మేకల పుల్లయ్య, చావా గణపతిరావు, భూక్యా వెంకటేశ్వరరావు, పోలంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన అవసరం లేదు..



మెటీరియల్ అందిస్తున్న ఎస్సై ప్రవంతి

నేలకొండపల్లి: పదో తరగతి పరీక్షల సమయం దగ్గరపడుతున్నందున్న పది విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నేలకొండపల్లి ఎస్సై జి.ప్రవంతిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతికి చెందిన 70 మంది విద్యార్థులకు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యాన పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన సందర్భంగా ఎస్సై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎంతటి ఒత్తిడినైనా తట్టుకోగలరని చెప్పారు. విద్యను బలోపేతం కోసం కృషి చేస్తున్న ఎస్టేట్స్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ ఎన్.వీ.సూర్యప్రకాష్, బాలాజీ గ్రూప్స్ మార్కెటింగ్ డైరెక్టర్ సోమనబోయిన సాయికిరణ్‌కుమార్, సభ్యులు జె‌ర్రిపోతుల అంజిని, వెంకన్న, సాయినవీన్, పాండు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కులపై క్షేత్రస్థాయి పరిశీలన



నేలకొండపల్లిలో తనిఖీ చేస్తున్న అధికారులు

నేలకొండపల్లి: పదో తరగతి ఇంటర్నల్ మార్కులపై మంగళవారం క్షేత్రస్థాయిలో బృందాలు పరిశీలించారు. మండలంలోని అప్పలనరసింహాపురం, రాయగూడెం, చెరువుమాదారం ప్రభుత్వ పాఠశాల, చైతన్య భారతీ విద్యాలయంలో బోదులబండ హెచ్‌ఎం నిర్మల బృందం సుంతరమోని నాగార్జున, శ్రీనివాసరావులు ఇంటర్నల్ మార్కుల రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ఆరెగూడెం, రాజేశ్వరపురం, నేలకొండపల్లి గురుకుల పాఠశాల, చెన్నారం ప్రభుత్వ పాఠశాలల్లో మరో బృందం హెచ్‌ఎం కరుణకుమారి, జయరాజు, ఆర్.శ్రీనివాసరావులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నోట్ పుస్తకాలు, విద్యార్థులు చేతిరాత, హాజరు శాతం పలు అంశాలను పరిగణలోకి తీసుకుని తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పాన్నేకల్‌లో వ్యక్తి నిర్బంధం?

ఖమ్మంరూరల్: మండలంలోని పాన్నేకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భూవివాద విషయమై ఓ వ్యక్తిని అదే గ్రామానికి కొందరు వ్యక్తులు నిర్బంధించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓ వ్యక్తి వద్ద కొందరు భూమి కొనుగోలు చేశారు. అయితే భూమిని రిజిస్ట్రేషన్ చేయడానికి ఆ వ్యక్తి ఇబ్బంది పెట్టడంతో పంచాయతీ కార్యాయంలో నిర్బంధించినట్లు సమాచారం.

'త్రివేణి' విద్యార్థులకు సన్మానం



విద్యార్థినితో పాటు, తల్లిదండ్రులను సన్మానిస్తున్న త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో 2021–22వ విద్యా సంవత్సరంలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి–త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావులు ఘనంగా సన్మానించారు. త్రివేణి పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. విద్యాభిషేకమైన అంశాలే గాక విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు మురళీకృష్ణ, శ్రీదేవి, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.


రమాబాయికి నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం: రమాబాయి అంబేడ్కర్ జయంతిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయంలోఅంబేడ్కర్ సతీమణి రమాబాయి చిత్రపటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. కన్వీనర్ గుంతేటి వీరభద్రం, భద్రూనాయక్, రెహమాన్, పద్మాచారి, పెరుగు వెంకటరమణ, వెంకటాచారి, హనుమంతు, మాలమహానాడు నాయకులు రామారావు, వీరన్న, రవి, రాంబాబునాయక్, దాసరిశ్రీను, ఉపేంద్రమ్మ, రమ్య పాల్గొన్నారు.

30 అడుగుల హనుమాన్ విగ్రహం..

నగరంలోని 10వ డివిజన్‌కు చెందిన చైతన్యనగర్‌లో గల బైపాస్‌రోడ్డు జంక్షన్‌లో సుమారు 30 అడుగుల ఎత్తులో భారీ హనుమంతుని విగ్రహం ముస్తాబవుతోంది. గత రెండు నెలలు క్రితం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఈ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. నిర్మాణం పూర్తి కావొచ్చింది. స్థానిక కార్పొరేటర్ చావా మాధురినాగేశ్వరరావు ఆధ్వర్యాన కాలనీవాసుల విరాళంతో నిర్మాణ పనులు చకాచకా సాగిస్తూ.. ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. ప్రధానరోడ్డుకు ఆనుకొని భారీ విగ్రహం ఏర్పాటు చేయడంతో ఖమ్మానికి చాటే ఓ ప్రత్యేక జాబితాలో చేరబోతుంది.

– ఖమ్మంఅర్బన్



ముస్తాబవుతున్న హనుమాన్ విగ్రహం